కథ

# 'గీత' సారాంశం

## – ఎమ్వీ రామిరెడ్డి

బస్సు పరుగెడుతోంది ఏభైమంది జాతక చక్రాలను గుప్పెట్లో వుంచుకుని.
ప్రపంచంలో డ్రైవర్ని మించిన జ్యోతిష శాస్త్రవేత్త వుండడేమో?
ఛ!అన్నీ చెత్త ఆలోచన్లే!
ఎంత ప్రయత్నించినా నా మెదడులోని జోరీగలు మౌనం వహించడంలేదు.
మనసులో అలజడి తగ్గడంలేదు. ఆఫీసుకు బాబాయి చేసిన ఫోనింకా గుండెల్లో రింగవుతూనేవుంది.

"హలో! చెప్పండి బాబాయ్, నేనే!!".

"శ్రీధర్ – బాబూ..బాబు"

"ఆ! బాబుకేమైంది? చెప్పండి, 'ఏం ఫర్లేదు".

"బాబు విషం తీసుకున్నాడు".

"గాడ్..ఇప్పుడెలా వున్నాడు?"

అట్నుంచి నిశ్శబ్దం. నా గుండె వేగం హెచ్చు తోంది.

"ఆస్పత్రిలో చేర్చాం. 24 గంటలు గడిస్తేగానీ చెప్పలేనన్నాడు డాక్టర్. మీ పిన్నికి మాట పడిపోయింది. నాకు కాలూ చెయ్యీ ఆట్టంలేదు. నువ్వెంటనే బయల్దేరి రాగలవా?"

"అలాగే బాబాయ్. నేనిప్పుడే బయల్దేరతా. బాబుకేం కాదు. మీరు ధైర్యంగా వుండండి".

ధైర్యంగా ఎలా వుండగలరు? ఒక్కగానొక్క కొడుకు కిరణ్. పిన్నీ బాబాయిల కలలపంట. వాడికోసం బాబాయెంత కష్టపడ్డాడు? ఎకరం పొలం తప్ప ఏ ఆధారం లేకున్నా వాడికి ఇంగ్లీష్‌లోనే అక్షరాభ్యాసం చేయించాడు. మంచి పేరూ, గొప్ప ఫీజు గల కాన్వెంటులోనే చదివించాడు. వాడూ తల్లిదండ్రుల కష్టానికి తగ్గట్టుగానే చదివాడు. పదో తరగతిలో మంచి మార్కులొచ్చాయి. వేల రూపాయిలు ధారపోసి గుంటూర్లోని ఓ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడీయట్‌లో చేర్పించాడు. అదీ పూర్తయింది. మంచి మార్కులొచ్చాయి. షార్ట్‌టర్మ్ కోచింగ్‌తో ఎమ్‌సెట్ రాశాడు. మూడు వేల లోపు ర్యాంకు వచ్చింది. ప్రైవేటు కాలేజీలో ఇంజనీరింగ్ సీటు వచ్చింది. అప్పటికే బాబాయికి భారం పెరిగిపోయింది. అయినా భరిస్తానన్నారు. కిరణ్ ఒప్పుకోలేదు.

ఈసారి లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంటాననీ, '10'లోపు ర్యాంకు సాధించడం తన ధ్యేయమని వాతో మొరపెట్టుకున్నాడు. నాన్నను ఒప్పించ మంటూ బతిమిలాడాడు.

ఎట్టకేలకు బాబాయ్ ఒప్పుకోవడంతో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకున్నాడు. కోచింగ్ నిమిత్తం కిరణ్ 9 నెలలు హైదరాబాద్‌లో మా ఇంట్లోనే వున్నాడు.

ఈసారి ర్యాంకు రాకపోవటమనేది కనీసం కలలోనైనా ఊహించని విషయం. ఇప్పుడే జరిగింది. పదమూడు వేలకు పైగా ర్యాంకు రావడంతో వాడు తీవ్ర నిరాశకు లోనై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

వాడికి మంచి ర్యాంకు రాకపోవటమేమిటి? ఎన్ని రకాల మెటీరియల్ చదివాడు? ఎంత పట్టుదలతో శ్రమించాడు? నిజంగా 'ఇండస్ట్రీ' గురించి వాడినుంచే నేర్చుకోవాలి. భట్టీయం పద్ధతిలో కాకుండా రకరకాల వుస్తకాలు చదివాడు. విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకుని వివిధ కోణాల నుంచి విశ్లేషించుకునేవాడు. మొదట్లో కొన్నాళ్ళు వాడి చదువుని నేనూ పర్యవేక్షించాను. కానీ, ఆ అవసరం లేదనిపించి, తన ఇష్టానికి వదిలేశాను. తనే ఎప్పుడన్నా సందేహాలొస్తే అడిగేవాడు. కిరణ్ లాజిక్ నన్ను ఆశ్చర్యపరిచేది.

అయినా ర్యాంకు రాలేదు. కారణం?

వాకెందుకో కనిపించని శక్తులేవో వాణ్ణి నిర్వీర్యం చేశాయనిపిస్తోంది. బస్సెక్కిన దగ్గర్నుంచీ వాటి కోసం నా మెదడు అన్వేషిస్తోంది.

*** *** *** ***

బాబాయికి వాస్తు పిచ్చి జాస్తి. ఖరీదైన కారులో తిరిగే ఓ 'సిద్ధాంతి' గారంటే తనకి అమితమైన భయమూ, భక్తీ! ఒకానొక శుభముహూర్తాన బాబాయి కోరికను అనుగ్రహించి సదరు వాస్తు పండితులవారు బాబాయి గారింటికి వేంచేశారు. ఇల్లంతా ఓమారు తన దివ్య చక్షువులతో వీక్షించారు. పరిసరాలను పరిశీలించారు.

ఆనక నొసలు విరిచి కన్నెర్రజేశారు.

ఇల్లంతా అస్తవ్యస్తంగా వుందన్నారు. ఆ వాడు ఇంటి ప్లాను గీసిన వాడెవడో మూర్ఖుడన్నారు. అంతా తప్పలతడకగా వుందన్నారు. ఇంట్లో మనుషుల్ని వ్యాధులు పీడిస్తాయనీ, సరస్వతీ కటాక్ష వీక్షణాలు కరవై పిల్లల చదువులు దెబ్బతింటాయని సెలవిచ్చారు. ఇంకా రకరకాల కష్టనష్టాలు కనిపించకుండా కాచుక్కూచున్నాయని వాక్రుచ్చారు.

బాబాయి వణికిపోయాడు. తప్పులన్నీ తెలియజెప్పి తమ బతుకుల్ని సరిదిద్దమని వేడుకున్నాడు.

సిద్ధాంతి మృదువుగా నవ్వారు. బాబాయి భుజం తట్టి 'నేనున్నాగా' అన్నట్టు ధైర్యం చెప్పారు.

ఈశాన్యం, నైరుతి, పశ్చిమాగ్నేయం, కాలదోషం, ధన నష్టం వంటి పదాలు తప్ప మా బాబాయికింకేమీ అర్థం కాలేదు. ప్రహరీ గోడ, సింహద్వారం, దేవుడి గది, వంటిల్లు.. – వీటిని అర్జెంటుగా ఆయా స్థానాల నుంచి పెకిలించి, ఫలానా విధంగా నిర్మించాలంటూ 'మార్కింగ్' ఇచ్చారు. ఆ సమయానికి అక్కడే వున్న నేను అంతా నిశితంగా గమనించాను.

మహారాజదర్పంతో 'వసూలు' కార్యక్రమం పూర్తి చేసుకుని పరివారజనంతో మరో ఇంటి దిశగా సాగిపోయారు సిద్ధాంతి గారు. నేను బాబాయిని వారించాను. అవన్నీ బూటకమని చెప్పాను.

"ఇప్పుడు మీకేం తక్కువైంది? మూడు పూట్లా తిండికి కొరత లేదు. ఉన్నంతలో సుఖంగా బతుకుతున్నారు. కిరణ్ బ్రహ్మాండంగా చదువుతున్నాడు. శ్రీలక్ష్మి పెళ్ళికూడా అయిపోయింది. ఆయన చెప్పిన మార్పులన్నీ చేయిస్తే మీకు మిగిలేది అప్పులే"– అన్నాను.

"అది కాదులే శ్రీధర్. ఎప్పట్నుంచో ఇల్లు చూయిద్దామనుకుంటున్నా. వచ్చిన వాళ్ళంతా కాస్తో కూస్తో వాస్తు తెలిసిన వాళ్ళు. ఇంట్లో దోషముందంటున్నారు. నిరుటి అప్పుల్లనీ పోయాయి. ఈ యేడు పత్తికి బాగానే రేటుంది. ఇంకా ఆగితే అదంతే పోతుంది"అన్నారు బాబాయి.

నేనేం చెప్పినా వ్యర్థమనిపించింది.


ఆ ప్రకారం మార్పులన్నీ జరిపించడంతో బాబాయికి దివ్యమైన అప్పు మిగిలింది. ఏయేటికాయేడు పొలం మీద రాబడి తగ్గిపోయింది.

..చాలా సేపట్నుంచి చేతిని కదల్చకుండా కిటికీ మీద వుంచడంతో తిమ్మిరెక్కింది. తీసి విదిలించాను. మరో చేత్తో గట్టిగా రుద్దాను. అరచేతిలో గీతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

బుర్రలో వెలుగు. అవును...చేతిలో గీతలు చూడగానే వెతుకుతున్నదేదో దొరికినట్టయింది.

కిరణ్ వైఫల్యం వెనుక దాగివున్న దుష్ట శక్తుల





రూపాలు మనోఫలకం మీద ఒక్కొక్కటే దొరికినట్టయింది.

సంక్రాంతికి కిరణ్ ఇంటికెళ్ళి, తిరిగి హైదరాబాద్ వచ్చాడు. వస్తూనే మనసు నిండా దిగులు మోసుకొచ్చాడు. మునుపటి ఉత్సాహం, ఉత్తేజం ఎక్కడో జారవిడుచుకున్నట్టు అన్యమనస్కంగా మసలుతున్నాడు. చదువుతున్నాడే గానీ పుస్తకంలో శత్రువులెవరో పొంచి వున్నట్టు తుళ్ళిపడుతున్నాడు. విషయమేమిటని బతిమాలితే చెప్పాడు.

బాబాయి వాణ్ణి తెనాలిలో పేరుమోసిన ఓ జ్యోతిష పండితులవారి వద్దకు తీసుకెళ్ళాడట. సదరు 'పురుషోత్తముడు' బాబు చేతిలో దుర్భిణీ వేసి 'గీత' పారాయణం' చేశాట్ట. జన్మ నక్షత్రం, పుట్టిన తేదీ వివరాలు తెలుసుకుని గడులు గీసి లెక్కలుకట్టాక బాబు భవిష్యచ్చిత్రపటాన్ని వెలువరించాట్ట! ఈ యేడు గ్రహబలం బలహీనంగా వుండడంతో మాబుకు ఎమ్‌సెట్ సీటు రావడం అసాధ్యమని వారి దివ్య సందేశ సారాంశం. అయితే విపరీతమైన పరిశ్రమ ఫలితంగా వస్తే ఒక మాదిరి ర్యాంకు రామారావచ్చనేది సదరు పండితుల వారి గో.పి.(గోడమీద పిల్లి) వ్యాఖ్యానం. ఆ మొదటిది బాబునెంత నీరసపరిచిందో అర్థమైంది.

నాకు చిర్రెత్తుకొచ్చింది. బాబాయి మీద విపరీతమైన కోపం వచ్చింది. వాడు 'రీ-ఛార్జి' కావడానికి చాలా పెద్ద శ్రమే అవసరమనిపించింది. అయినా తప్పదు.

దాదాపు వారం పాటు రోజుకో గంటసేపు క్లాసు తీసుకున్నాను. జాతక చక్రాలూ, రాశి ఫలాలు పెద్ద బోగస్ అని చెప్పాను. మనిషి బలహీనతలను ఆసరాగా చేసుకుని స్వాములూ, దొంగ పండితులూ ఆడుతున్న నాటకాల గురించి వివరించాను. గీతలు శారీరక ధర్మమనీ, వాటి విన్యాసాలు ఏ ఒక్కనాటికీ విధి విన్యాసాలు కావేరవని గట్టిగా చెప్పాను.

కోలుకున్నట్టే కన్పించాడు. తెనాలి పండితుడి మాటల మైకం నుంచి బయటపడ్డట్టే కన్పించాడు. కానీ లోలోపల అదో చెదలా వాణ్ణి తినేసిందని ఇప్పుడర్థమౌతోంది.

*** *** *** ***

గుంటూరులో బస్సు దిగి ఆటోలో ఆస్పత్రికి చేరుకున్నాను. నన్ను చూడగానే పిన్ని బావురుమంది. బాబాయి 'పేలడానికి సిద్ధంగా వున్న మందుపాతరలా' వున్నాడు.. గదిలో మంచంమీద బాబు కళ్ళు మూసుకుని పడుకొనివున్నాడు. సెలైన్ ఎక్కిస్తున్నారు.

నేను దగ్గరగా వెళ్ళి. నుదుటి మీద చెయ్యేశాను. మెల్లగా కళ్ళు విప్పాడు. ఓసారి నావైపు నిర్వేదంగా చూసి మళ్ళీ కళ్ళు మూసుకుని తల మరోవైపు వాల్చేశాడు- అపరాధిలా. నాకేడుపు తన్నుకొస్తోంది. నిగ్రహించుకోవడం కష్టమౌతోంది.

డాక్టర్ని కలిశాను. మరో అయిదు గంటలు గడవాలన్నారు.

నూరులవంటి భయానక ఉద్విగ్న క్షణాల్ని ఆరేడుగంటలు భరించాక.....

బాబుకు ప్రమాదం తప్పిపోయింది. కోలుకున్నాడు. మొహంలో తేట కన్పించింది. హాయిగా ఊపిరి పీల్చుకున్నాం.

*** *** *** ***

రకరకాలుగా ధైర్యం చెప్పాను. ర్యాంకు రానంత మాత్రాన వాటిల్లిన నష్టమేమీ లేదన్నాను. బీఎస్సీ ద్వారా చేరుకోగల శిఖరాలూ ఉన్నతమైనవేనని చెప్పాను.

అన్నిటికీ బుద్ధిగా తలూపాడు. నా హితబోధ

వాడికి పూర్తి ధైర్యాన్నిచ్చినట్టే తోచింది నాకు. గతాన్ని కలగా భావించి పునరుత్తేజంతో మళ్ళీ పుస్తకాలతో స్నేహం చేయగలడనే అన్పించింది.

కానీ....

"అన్నయ్యా..."

"చెప్పమ్మా".

"మరి..మరి.."

"ఆ! చెప్ప, మరేం భయపడకు".

"మరి..నేనెప్పటికీ పెళ్ళి చేసుకోనన్నయ్యా".

కాసేపు నాకేమీ అర్థం కాలేదు. పొంతన లేని ఈ నిర్ణయమేమిటో అంతుబట్టలేదు.

"అదేమిట్రా!ఎందుకని?" ప్రశ్నించాను అయోమయంగా.

"పెళ్ళయ్యాక నా భార్య నాతో సరిగ్గా కాపురం చేయదు. నాకు పుట్టే అబ్బాయి కూడా అనామకుడే అవుతాడట' '.

నాకు పిచ్చి కోపమొచ్చింది.

"ఎవ్వడ్రా..ఎవడ్రా నీకామాట చెప్పిన గాడిద?"

"తెనాలి పండితుడు".

*** *** *** ***

జాతక చక్రం కిరణ్ మెదణ్ణి పూర్తిగా విషతుల్యం చేసింది. వాడు మళ్ళీ దారిలోకి వచ్చేదెలా? ఎన్ని హితవచనాలు వాడి రక్తాన్ని శుద్ధి చేయగలవు? రెండ్రోజులపాటు ఆలోచన్లు నన్ను వేధించాయి.

కిరణ్ కోలుకుంటున్నాడు. డిశ్చార్జై ఇంటికి వచ్చాడు. ఇక వాడి ఇష్టానికి వాణ్ణి వదిలివేయడమా? చైతన్యపరిచే యత్నాలు కొనసాగించడమా?

రాత్రి టీవీలో వార్తలొస్తున్నా అవి నా చెవికెక్కడంలేదు.

"...అనేక అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో ఎమ్‌సెట్ పరీక్షను తిరిగి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది". చివరి వాక్యం లీలగా విన్పించింది. శరీరంలో చిన్న కుదుపు. వెంటనే నాలో ఉద్వేగం. ఆలోచనలన్నీ పక్కకు తోస్తూ కొత్త ఉత్సాహం.

అరగంట హడావిడి అనంతరం కిరణ్‌ని మళ్ళీ హైదరాబాద్ బయల్దేరదీశాను. బాబాయి ఏవేవో చెబుతున్నా, వారిస్తున్నా వినదల్చుకోలేదు. ఆ రాత్రికే ఇద్దరం రైలెక్కేశాం.

ఉదయం ఇంట్లో అడుగుపెడుతుండగానే నా శ్రీమతి వాణ్ణి అక్కున చేర్చుకుంది. ఆరోగ్యం గురించి తరచి తరచి అడుగుతూ కళ్ళనీళ్ళు పెట్టుకుంది. ఆమె మంచితనం గురించి వాడికి బాగా తెలుసు. తననెలా చూసుకుంటుందో వివరిస్తూ ఇంటికి సుదీర్ఘ లేఖలు రాస్తుంటాడు.

*** *** *** ***

ఉదయం ఆరున్నర కావొస్తోంది.

శూన్యంలోకి చూస్తూ కూచున్నాడు కిరణ్.

'ఇదో సువర్ణావకాశం మనకు. ఎన్నడూ లేని విధంగా ఫలితాలు ప్రకటించి కూడా మొత్తం పరీక్ష రద్దు చేశారు. ఏ లక్ష్యాన్ని ఛేదించలేక నువ్వు డీలాపడిపోయావో, ఆ శిఖరం మళ్ళీ నీ కళ్ళ ముందే ప్రత్యక్షమైంది. అపోహలన్నీ కడిగేసుకుని అధిరోహణ ప్రారంభించు".

శ్రీమతి ఇద్దరికీ కాఫీ తెచ్చింది. చెప్పడం ఆపి కాఫీ అందుకున్నాను. ఒక కవరు నా చేతిలో పెట్టి లోపలికెళ్ళింది. అదేమిటో అర్థంకాక ఆశ్చర్యంగా చూస్తున్నాడు కిరణ్.

"జాతకాలు మూఢనమ్మకాలనీ, వాటి ప్రభావం నీమీద బలంగా పడిందనీ..ఇంకా ఏవేవో వివరణల గురించి నీకిక ఒక్క మాట కూడా చెప్పను. సావధానంగా దీన్ని చదువు" అంటూ కవరులోని కాగితం తీసి వాడికందించాను.

అది – పదిహేనేళ్ళ క్రితం నందిగామలోని ఓ ప్రముఖ జ్యోతిష పండితుడు రాసిచ్చిన నా జాతకం.

*** *** *** ***

సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. మా పిల్లలిద్దరూ శ్రద్ధగా చదువుకుంటున్నారు. కిరణ్ సోఫాలో కూచొని కాగితాలతో కుస్తీపడుతున్నాడు. నా మనసు కుదుటపడింది.





## ముంబయ్ వచ్చిన స్టీవెన్ సీగల్

**హా**లీవుడ్ యాక్షన్‌స్టార్ స్టీవెన్ సీగల్ కొత్త సినిమా షూటింగ్ కోసం ముంబయ్ వచ్చాడు. ఓవక్క షూటింగ్‌లో బిజీగా వున్నా తీరిక చేసుకుని పాత స్నేహితుడు అనిల్ గంగూలీ ఇంటిని వెదుక్కుంటూ మరీ వచ్చాడు. ఈ మధ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అనిల్ తన కూతురు రూపా గంగూలీకి బేరాలు ఇప్పించవలసిందిగా బతిమాలాడట. త్వరలో రూపా గంగూలీ దశ తిరగబోతున్నదన్నమాట.

పిల్లలిద్దర్నీ స్నానాలకు తీసుకెళ్తూ, 'మీరు క్లాసు పీకడానికి ఇదే మంచి సమయం' అన్నట్టు నా శ్రీమతి సైగ చేసింది.

"చదివావా కిరణ్ నా జాతకం!" నవ్వుతూ ప్రశ్నించాను.

తలూపాడు.

'నందిగామ వెళ్ళిన రోజు నాకు ఇప్పటికీ బాగా గుర్తు. నా ఫ్రెండొకడు నన్ను బలవంతం చేసి మరీ లాక్కెళ్ళాడు. అప్పుడు నేను ఎమ్‌సెట్ కోచింగ్ తీసుకుంటున్నాను. 'నీకు సీటు తన్నుకుంటూ వస్తుంది ఫో!' అని ఢంకా భజాయించి చెప్పాడా పండితుడు. నేనసలు క్వాలిఫై కాలేదు. బహుశః 'వస్తుందిలే' అన్న ధీమా నాకు తెలీకుండానే నన్ను జయించి వుంటుంది. ప్రభుత్వ సెక్టారులో ఒక సెక్షనుకు ఇన్‌-ఛార్జీ కావడం గ్యారంటీ అన్నాడు. అసలు ఉద్యోగమే లేక రెండేళ్ళు అవస్థ పడ్డాను. డబ్బున్న భార్య వెదుక్కుంటూ వస్తుందన్నాడు. ఆవిడ నా మాట వినదనీ, కలహాల కాపురంతో క్షణ క్షణం నరకంగా అనిపిస్తుందనీ చెప్పాడు. నిజం చెప్పొద్దూ! చాలా రోజులు పెళ్ళంటేనే భయపడ్డాను. నాకు అబ్బాయి పుడతాడనీ, వాడు నిష్ప్రయోజకుడుగా మారి నా పేరు చెడగొడతాడనీ రాశాడు... కట్నం లేకుండా మీ వదిన్ని పెళ్ళి చేసుకున్నాను. గొప్ప హోదా లేకున్నా పేరున్న ప్రైవేటు కంపెనీలో గౌరవప్రదమైన ఉద్యోగం చేస్తున్నాను. తాహతుకు తగ్గట్టుగా మంచి జీవితం గడుపుతున్నాను. ఇప్పటికి పెళ్ళయి పదేళ్ళయింది. సరదాకయినా మీ వదినతో కీచులాడుకున్న సందర్భం ఒక్కటీ లేదు. తను ఎంత మంచిదో నీకు తెలుసు. ఇక నాకు పుట్టింది ఇద్దరూ ఆడపిల్లలే. చక్కగా చదువుతున్నారు...ఇప్పుడు చెప్ప, ఆ జాతక రచనలో ఏ ముక్కయినా నిజమైందా?"

## ఊర్మిళ

## మెళుకువలు

మొదటి నుంచి ఊర్మిళ మీద ప్రత్యేక అభిమానంతో దాదాపుగా తన సినిమాలన్నింటిలోనూ హీరోయిన్ అవకాశాలిచ్చిన రామ్ గోపాల్‌వర్మ తర్వాత చిత్రంలో మనోజ్ బాజ్‌పాయ్ ప్రక్కన ఊర్మిళకి బదులుగా అంతర అనే అమ్మాయిని సెలెక్ట్ చేశాడు. అయితే రామూని ఎక్కడ నొక్కాలో బాగా తెలిసిన ఊర్మిళ మళ్ళీ ఈ సినిమాలో నటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

కిరణ్ మొహం మరింత ప్రశాంతంగా మారుతున్న విషయం గమనిస్తూనే వున్నాను.

"మనిషి పుట్టినప్పుడు గుప్పిట మూసుకుని వుంటాడు. అది పట్టుదలకు సంకేతం. జీవన సమరంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అధిగమించేందుకు దృఢ సంకల్పంతో వుండాలన్నదానికి గీతలేర్పడతాయి. అవి శరీరంలో భాగమన్న నిజం గుర్తించినవాళ్ళు ఆత్మవిశ్వాసంతో గుప్పిట్లు బిగించి ముందుకు సాగిపోతారు. ఆ గీతలే మన నుదుటి రాతలని భ్రమించిన నీలాంటి వాళ్ళు పట్టు సడలించి, ప్రాణాలమీదికి తెచ్చుకుంటారు".

శ్రద్ధగా, సీరియస్‌గా వింటున్నాడు కిరణ్.

"ఎగ్జామ్ మళ్ళీ నిర్వహించబోవడం నీకు పునర్జన్మలాంటిది. ఈ అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకుని నిన్ను నీవు నిరూపించుకోగలిగితే, నా తాపత్రయానికి అర్థం వుంటుంది. లేకపోతే..." ఇంకేం మాట్లాడకుండా లోపలికెళ్ళిపోయాను.

*** *** *** ***

మనిషిలో రాక్షసుడుంటాడన్నది పచ్చి నిజం. లేకుంటే కిరణ్ అంత భయంకరంగా వర్క్ చేయడు.

టీలూ, బిస్కెట్లతో రాత్రిళ్ళు కరిగిపోయాయి. నేను ఎగ్జామ్ ఎన్ని రోజులుందీ లెక్కగట్టి పకడ్బందీగా షెడ్యూలు ప్లాన్ చేశాను. అస్సైన్‌మెంట్లు ఇచ్చాను. రాత్రిపూట కిరణ్‌కు నేనూ, శ్రీమతీ స్నేహితులమయ్యాం. గురువులమయ్యాం. అమ్మానాన్నలమయ్యాం. మా పిల్లలు సైతం వాడికి తమ పరిధిలో అవసరమైన సాయం అందించేవాళ్ళు.

నేనిచ్చిన షెడ్యూల్ పరీక్షకు పది రోజుల ముందే పూర్తి చేశాడు. మళ్ళీ సెట్ చేయమన్నాడు. పుస్తకాలు వాడి చేతుల్లో చిక్కి శల్యమయ్యాయి.

పరీక్ష రోజు రానే వచ్చింది. ఆరోజు ఆఫీసుకు సెలవుపెట్టి, నేనే తీసుకెళ్ళి పరీక్ష రాయించాను.

మరుసటి రోజే వాళ్ళ వూరు వెళ్ళిపోయాడు కిరణ్.

*** *** *** ***

ఆఫీసు నుంచి వస్తూనే ఇల్లంతా వెదికాను. కిరణ్ నెంబర్ ఎక్కడా కన్పించలేదు. ఆరోజు మధ్యాహ్నమే ఎమ్‌సెట్ ఫలితాలు వచ్చాయి. నెంబరు ఎక్కడో రాసుకున్నా, అది కన్పించడంలేదు. శ్రీమతీ, పిల్లలు కూడా కిరణ్ బుక్స్ అన్నీ వెదికారు. ఎక్కడా నెంబరు రాసిలేదు. ఆ రాత్రంతా అసహనంగా వుంది. ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టలేదు. ఒకవేళ ఈసారీ ర్యాంకు రాకుంటే కిరణ్ పరిస్థితి ఏమిటి?

ఆరోజు పరీక్ష రాసి బయటికి రాగానే 'ఎలా రాశావ్?' అన్నాను. సున్నితంగా నవ్వుతూ తలూపాడు.

ఆ నవ్వులో గొప్ప నమ్మకం కన్పించింది. అయినా... అప్పుడే చెప్పాను– "సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో మనస్ఫూర్తిగా మన ప్రయత్నం మనం చేయడమే ముఖ్యం. ఫలితం సంగతి తర్వాత. లాస్ట్ టైమ్ నీమీద నీకే నమ్మకం లేని స్థితిలో రాశావు. ఈసారి నిజమైన దీక్షతో రాశావు. ఒకవేళ ర్యాంకు రాకున్నా నిరాశపడాల్సిందేమీ లేదు. గెలుస్తామా లేదా అన్నది కాదు..పందెంలో పాల్గొన్నామా లేదా అన్నదే ప్రధానం".



## అర్షద్‌వర్సీ పెళ్ళి

చాలా కాలంగా ఇదిగో చేసుకుంటాం, అదుగో చేససుకుంటాం అని రోజులు గడువుతున్న అర్షద్ వర్షి, మరియా గోరెట్టి చివరికి 'వచ్చే ఏడాది ఒక ఇంటివాళ్ళమవుతున్నాం' అని ప్రకటించారు. కరెక్ట్ డేట్లు మాత్రం తర్వాత చెబుతారట. ఈలోగా అర్షద్ వర్సీ తన ఆడ పరిచయాల్ని తగ్గించుకోవాలట. అలాగే మరియా అర్షద్ తన మగ ఫ్రెండ్స్‌ని వదిలించుకోవాలి గదా!

ఆ మాటలు బాగానే రిసీవవ్ చేసుకున్నట్టు కన్పించాడు.

రకరకాల ఆలోచనల్తో తెల్లవారు ఝామున నిద్ర పట్టింది.

"ఏవండీ..ఏవండీ.."

మెల్లగా కళ్ళు విప్పాను. తెల్లవారుతోంది. ఒక్క ఉదుటన లేచి "కిరణ్ వచ్చాడా ఊర్మిళ?" అని ప్రశ్నించాను.

'ష్! పెద్దగా మాట్లాడకండి. బాబొచ్చాడు. హాల్లో వున్నాడు. ఏమీ మాట్లాడ్డం లేదు. మిమ్మల్నే చూస్తాననీ, మీతోనే మాట్లాడతానంటున్నాడు.." మెల్లగా అంది.

లేచి భయం భయంగా హాల్లోకొచ్చాను.

కిరణ్ సోఫాలో కూచుని వున్నాడు. కాళ్ళు పైకి మడిచి, తల మోకాళ్ళపై పెట్టుకుని వున్నాడు.

గుండె దిటవు చేసుకుని దగ్గరగా వెళ్ళి "కిరణ్" అంటూ తల పైకెత్తాను.

మొహం నిర్వికారంగా వుంది.

"వాట్ హ్యాపెండ్?" ప్రశ్నించాను.

సమాధానం రాలేదు.

"ర్యాంకు రాలేదా?"

మాట్లాడలేదు. మౌనంగా పేపరు తీసి నాకందించాడు. ఆత్రంగా చూశాను.

మొదటి పేజీలో టాప్ ర్యాంకర్ల లిస్టులో అండర్‌లైన్ చేసి వున్నచోట నా కళ్ళు పరుగుతీశాయి.

*"బి. కిరణ్ కుమార్, 40 ర్యాంకు.."*

పేపర్లో ఫోటో కూడా వుంది.

క్షణంపాటు ఊపిరి తీసుకోలేకపోయాను.

ఆగిపోయిన రక్త ప్రసరణ ఒక్కసారిగా ఉప్పెనలా నరాల్లోకి పరుగుతీసింది. శిఖరం అంచునుంచి జారి, లోయ లోతుల్లోకి పడిపోయిన మనిషికి 'ప్రమాదం ఒక కల' అని తెలిసినప్పటి స్థితి. గుండెల్లోకి చేరిన గాలినంతా ఒక్కసారిగా వదుల్తూ పేపర్ పక్కన పడేశాను.

వెంటనే "కంగ్రాచ్యులేషన్స్" అంటుండగానే వాడు సోఫాలోంచి అంతెత్తున ఎగిరి "యాహూ" అంటూ కిందికి దూకాడు.

వాణ్ణి గట్టిగా కౌగిలించుకుని గుండ్రంగా తిప్పేశాను.

"ఇప్పుడు చెప్పరా..ఏమైంది మీ తెనాలి పండితుడి జోస్యం?"

"ఏమైందో అతనికే తెలియజేయాలనుకుంటున్నాం. అందుకే అతనికీ పేపరు కటింగూ, నాకు జాతకం చెప్పినందుకు ఫీజు కింద 'చెక్కు' బదులు ఒక 'చెప్పు' పోస్ట్ చేయాలనుకుంటున్నా"